


# మనం
## నల్లగొండ
### సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
గురువారం | 19 | జనవరి | 2023 | పేజీలు : 3


# యాదగిరిగుట్టలో ముఖ్యమంత్రుల ప్రత్యేక పూజలు

**యాదగిరిగుట్ట, జనవరి 18(మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, జాతీయ నేతలు మంగళవారం రాత్రే హైద్రాబాద్ చేరుకున్నారు. సీఎం కేసీఆర్ ఆహ్వానం మేరకు వీరంతా బుధవారం ఉదయం 9.45గంటలకు ప్రగతి భవన్‌కు చేరుకున్నారు. ఈ సంధర్భంగా కేరళ సీఎం పినరయి విజయన్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, పంజాబ్ సీఎం భగవంత్ మాన్, యూపీ మాజీ సీఎం అఖిలేష్‌యాదవ్, సీపీఐ నేత రాజాతో సహా పలువురు నేతలకు సీఎం కేసీఆర్ ఘనంగా స్వాగతం పలికారు. ప్రగతి భవన్‌లో అల్పాహారవిందులో పాల్గొని దేశ రాజకీయ పరిస్థితులపై చర్చించుకున్నారు. అనంతరం కేసీఆర్ ఆధ్వర్యంలో రెండు హెలీకాప్టర్‌లలో యాదగిరిగుట్ట చేరుకుని తొలుత ప్రెసిడెన్సియల్ సూట్‌కు చేరుకోవడం జరిగింది. అనంతరం యాదగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ప్రధాన ఆలయానికి చేరుకున్న ముఖ్యమంత్రులకు, ముఖ్యనేతలకు ఆలయ, జిల్లా అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. ప్రభుత్వవిప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునితా మహేందర్‌రెడ్డి వారికి కుంకుమ బొట్టు పెట్టి స్వాగతం పలుకగా, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. నేతలంతా క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామిని, ధ్వజస్తంభం ప్రదక్షిణ గావించారు. అర్చకులు స్వామివారి సన్నిధిలో సంకల్పం చెప్పి, సువర్ణ పుష్పాలతో అర్చన నిర్వహించారు. వారందరికి అర్చకులు ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి దర్శనం









అనంతరం వారు ఫోటో ఎగ్జిబిషన్ తిలకించిన సంధర్బంలో స్థల పురాణాన్ని, ప్రాశస్త్యాన్ని సీఎం వారికి తెలిపారు. ఆలయ పునర్నిర్మాణ తీరును వివరించారు. ఆలయం గతంలో అర ఎకరంలో ఉండేదని, ఇపుడు నాలుగు ఎకరాల స్థలానికి విస్తరించిన తీరును. సిమెంట్ లేకుండా కృష్ణశిలలతో పాటు, ఇతర స్టోన్స్‌ను దేశంలోని ఇతర ప్రాంతాల నుండి తెప్పించి, వివిధ రాష్ట్రాల నిపుణులతో నిర్మాణం చేసినట్లు తెలిపారు. ప్రత్యేక క్యూలైన్ల కాంప్లెక్సు ఏర్పాటు, ఎస్కలేటర్లు, లిఫ్టులు వివరించారు. అద్దాల మండపాన్ని





సందర్శించారు. తర్వాత విజిటర్స్ బుక్‌లో ఆలయ గొప్పతనం గురించి అతిధులు తమ అభిప్రాయాలను నమోదు చేశారు. అనంతరం శివాలయం చేరుకుని దర్శించుకున్నారు. ఇతర నిర్మాణాలను పరిశీలించి హెలీపాడ్ వద్దకు చేరుకున్నారు. వారితో పాటు మంత్రులు వేముల ప్రశాంత్‌రెడ్డి, తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎంపీ జోగినపల్లి సంతోష్‌కుమార్, ఎమ్మెల్సీ కవిత, ప్రభుత్వవిప్ గొంగిడి సునితా, జడ్పీచైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, సీఎం సెక్రెటరీ భూపాల్‌రెడ్డి, సీఎం ఓఎస్డీ ప్రియాంక వర్గీస్, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ దీపక్‌తివారీ, ఈవో గీతారెడ్డి, వైటిడిఏ వైస్‌చైర్మన్ కిషన్‌రావు, సీపీ దేవేంద్రసింగ్ చౌహాన్, ఆర్డీవో భూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఆతర్వాత యాదగిరిగుట్ట నుంచి రెండు హెలీకాప్టర్‌లలో ఖమ్మం బయలుదేరి వెళ్లారు.

# 10 పరీక్షల్లో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచాలి

## – జిల్లా విద్యాధికారి అశోక్

**హుజూర్‌నగర్, జనవరి 18, మనం న్యూస్:** 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి వారి ఉత్తీర్ణత శాతం పెంచాలని జిల్లా విద్యాధికారి అశోక్ అన్నారు. మన ఊరు– మనబడి పథకం ద్వారా ప్రభుత్వ ఉన్నత పాఠశాలల, లింగగిరి గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న నిర్మాణ పనులను వారు పరిశీలించారు. పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సబంధిత కాంట్రాక్టర్‌కు సూచించారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో మాట్లాడుతూ.... 10విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు హజరైయేలా చూడాలని ప్రత్యేక తరగతులు నిర్వహించి ఉత్తీర్ణత శాతం పెంచాలన్నారు.



ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సైదనాయక్, పాఠశాల హెచ్‌ఎం. మల్లెల ఉద యశ్రీ, సావుల వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు మాతంగి ప్రభాకర్‌రావు, ఉపేందర్, వసంతరావు, అన్వేష్, శేశగిరి, వెంకటేశ్వర్లు, అరుణ, రాణి, జానీబేగం, అశోక్‌కువూర్, జ్యోతి, సీఆర్‌పీలు సైదులు, రమేష్‌లు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ సభకు భారీ తరలివెళ్లిన గులాభి శ్రేణులు

## జిల్లాలో నాలుగు నియోజకవర్గాల నుంచి వందాలది వాహానాలు

## సోలీపేట గ్రామం నుండి జెండా ఊపి ప్రారంభించిన మంత్రి జగదీష్‌రెడ్డి

**సూర్యాపేట టౌన్ జనవరి 18 మనం న్యూస్:** ఖమ్మంలో తొలిసారి బిఆర్ఎస్(భారత రాష్ట్ర సమితి) మొదటి బహిరంగా సభకు రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సారథ్యంలో సూర్యాపేట రూరల్ గ్రామమైన సోలీపేట నుండి ప్రజల ను సమీకరించి జెండా ఊపి సభకు వెల్లారు. బుధవారం ఖమ్మంలో జరిగే సభకు జిల్లాలోని నాలుగు నియోజకవర్గా(సూర్యాపేట, తుంగతుర్తి, కొదాడు, హుజుర్‌నగర్)ల నుండి జనాన్ని సమీకరించి ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, మండల, గ్రామ, వార్డులలోని నాయకులు, పార్టీ కార్యకర్తలు, ప్రజలతో కలిసి ఖమ్మానికి వెల్లారు. లక్షల మంది ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, వందలాది వాహానాలలో సభకు వెల్లారు. సభను విజయవంతం చేయాడానికి, సభకు వివిధ రాష్ట్రాల(కేరళ, ఢీల్లీ, పంజాబ్) ముఖ్యమంత్రులు వస్తుండటంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పార్టీ శ్రేణులు. ఈ సభకు ఎమ్మెల్యేలు గాదరి కిషోర్‌కూమార్, బొల్లం మల్లయ్య యాదవ్, శానంపూడి సైదిరెడ్డిలు, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, నాయకులు గండురి పావని కృపాకర్, మహిళనాయకురాళ్లు ఎస్‌కె సల్మామస్తాన్, దండు రేణుక, కరుణశ్రీ, మహేశ్వరీ, తదితరులు ముఖ్య నాయకులు తరలివెళ్లారు.





# వినియోగ దారులు మన్ననలు పొందాలిః మంత్రి

**సూర్యాపేట టౌన్ జనవరి 18 మనం న్యూస్ః** వినియోగదారుల మన్ననలు పొందాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని శంకర్ విలాస్ సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన లక్కి గార్మెంట్ వస్త్ర దుకాణాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... సూర్యాపేట జిల్లా ఏర్పాడిన నాటి నుండి పారిశ్రామిక రంగంలో ముందుకు దూసుకుపోతుందని నూతన పెట్టుబడులు సైతం జిల్లాకు వస్తున్నాయని పేర్కొన్నారు. పారిశ్రామికంగా వర్తకులు, వ్యాపారులు ప్రశాంత వాతవరణంలో వారి వ్యాపారాలను కొనసాగిస్తున్నారని తెలిపారు. జిల్లా కేంద్రాన్ని అభివృద్ధిలో రోల్ మోడల్‌గా నిలిపామని కేసిఆర్ నూతన జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక నిధులను కేటాయించటం జరిగిందని ఇందులో భాగంగానే ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజ్, సమీకృత, ఎస్పీ కార్యలయాలతో పాటు ట్యాంక్ బండ్, మోడల్ మార్కెట్, పార్కులు శ్మాసన వాటికలు 8 సంవత్సరాలలో ఎంతో అభివృద్ధి చేశామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య, కౌన్సిలర్ అంగిరేకుల నాగార్జున, ప్రోపరైటర్లు ఎల్ శ్రీనివాస్, జి వెంకన్న, కె దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# హోటల్ మమతా ఇన్ నూతన భవనం ప్రారంభం



**సూర్యాపేట టౌన్ జనవరి 18 మనం న్యూస్ః** పట్టణంలోని శంకర్ విలాస్ సెంటర్ సమీపంలో గల హోటల్ శ్రీ మమతా ఇన్ నూతన భవనాన్ని రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్, జడ్పీ వైస్ చైర్మన్ గొపగాని వెంకటనారాయణగౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గందురి పావనికృపాకర్, ఉప్పల లలితా ఆనంద్, సవరాల సత్యనారాయణ, తోట శ్యామ్, మీల మహదేవ్, సింగిరికొండ రవీందర్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ సభకు తరలివెళ్లిన మండల నాయకులు



**పెన్ పహడ్ జనవరి 18 మనం న్యూస్ః** ఖమ్మంలో జరిగే బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవ సభకు బుధవారం మండల పరిధిలోని అనంతారం గ్రామం నుండి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... సిఎం కేసిఆర్ నేతృత్వంలో తెలంగాణ అభివృద్ధి పదంలో పయనిస్తుందని, రైతు బంధు, ఉచిత విద్యుత్ వంటి పథకాలు రైతులకు వరంలా మారాయని ఇలాంటి పథకాలు దేశంలో అమలు చేసేందుకు బిఆర్ఎస్ గెలుపు కోసం దేశ ప్రజలు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు నాగార్జున, దంతాల వెంకటేశ్వర్లు, నాగర్జున, విజయ్‌కూమార్, నారాయాణరెడ్డి, షఫీ, మదార్, కాంతాచారి, లింగయ్య, మైబెల్లి, ఆదర్శరెడ్డి, వెంకన్న, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి కంటి వెలుగు ప్రారంభం

**సూర్యాపేట జనవరి 18 మనం ప్రతినిధిః** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన రెండోవిడత కంటి వెలుగు కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలో ఒకటోవార్డులోని జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో విద్యుత్ శాఖమంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ప్రారంభించనున్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**నడిగుడెం జనవరి 18 మనం న్యూస్ః** నేటి నుండి ప్రారంభం కానున్న కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కంటివెలుగు ప్రత్యేక పరిశీలకుడు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి అన్నారు. బుధవారం మండల పరిధిలోని వల్లాభపురం గ్రామంలో కంటి వెలుగు ప్రారంభోత్సవ ప్రదేశాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలని, వివరాలకు ఆరోగ్య, ఆశ కార్యకర్తలను సంప్రదించాలని సూచించారు. కంటికి సంబంధించిన సమస్యలు ఉన్నవారు సంబంధిత శిబిరాల వద్దకు వచ్చి ప్రత్యేక పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. సర్వేంద్రియానం నయనం ప్రధానం అని అవసరమైన వారికి కళ్లద్దాలు ఉచితంగా అందించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం ప్రారంభోత్సవ ప్రదేశంలో అధికారులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నడిగుడెం, అనంతగిరి ఎంపిడిఓ ఎర్రయ్య, జగదీష్, డాక్టర్‌లు లక్ష్మిప్రసన్న, అనిత, కళావతి, విజయ్‌కూమార్, మధు, నమృత, ఆరోగ్య కార్యకర్తలు విజయ రమాదేవి, పంచాయితీ కార్యదర్శి అనిల్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రయివేటు ఆసుపత్రుల దోపిడిని కట్టడి చేయాలి



**సూర్యాపేట టౌన్ జనవరి 18 మనం న్యూస్ః** జిల్లా వ్యాప్తంగా రోజురోజుకు పుట్టగొడుల్లా పుట్టుకొస్తున్న ప్రయివేటు ఆసుపత్రులపై నిఘా పెంచి, ఆసుపత్రుల దోపిడిని కట్టడి చేయాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ జిల్లా కన్వీనర్ కొత్తపల్లి శివకుమార్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్‌కు పార్టీ శ్రేణులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... హస్పిట ళ్లలో మెడికల్ షాపు, ల్యాబ్‌లను నడిపిస్తు మెడికల్ మాఫియా దందాను కొనసాగిస్తున్నారని తెలిపారు. గ్రామాలలో ఆర్ఎంపిలు, పిఆర్ఓలను ఏజెంట్లుగా పెట్టుకొని రోగి ద్వారా పర్సంటేజ్‌లు ఇస్తు బాధితుల నుండి వేలల్లో డబ్బును గుంజుతున్నారని పేర్కొన్నారు. తక్షణమే ప్రయివేటు ఆసుపత్రులు, ఆర్ఎంపిలు, పిఆర్ఓల చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు మట్టిపల్లి అంజయ్య, ఐఎఫ్‌టియు జిల్లా కన్వీనర్ రామోజీ, నాగలక్ష్మి, చంద్రకళ, లక్ష్మి, రాజేశ్వరీ, వీరబాబు, వాజీద్, శ్రీకాంత్, నరేష్, వీరబాబు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# కొలిశెట్టి వజ్రమ్మ మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

**సూర్యాపేట టౌన్ జనవరి 18 మనం న్యూస్ః** పట్టణంలోని కుడకుడ గ్రామానికి చెందిన తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు తల్లి కొలిశెట్టి వజ్రమ్మ మృతి తీరని లోటని ఆ పార్టీ నాయకులు అన్నారు. బుధవారం ఆమె అనారోగ్యంతో మృతి చెందటంతో పార్టీ నాయకులు కలిసి వెళ్లి మృతదేహంపై ఎర్ర జెండా కప్పి, పూలమాల వేసి జోహర్లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... వజ్రమ్మ పార్టీ సభ్యురాలిగా, సానుభూతి పరులుగా, ఉండి అనేక ఉద్యమాలకు పోరాటలకు సహకరాన్ని అందించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కోట గోపి, వేల్పుల వెంకన్న, నరసింహారావు, కంచుగట్ల శ్రీనివాస్, రాంబాబు, పిండిగ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# నేటి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ఉమ్మడి నల్లగొండ జిల్లా సదస్సు జయప్రదం చేయాలి

**నడిగూడెం, జనవరి18(మనం న్యూస్)ః** చిట్యాలలో జరిగే ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ఉమ్మడి నల్లగొండ జిల్లా సదస్సును విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి సూర్యాపేట జిల్లా ఇంఛార్జి బొజ్జ సైదులుమాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ నడిగూడెం మండల ఇంఛార్జి దున్న అభిమాన్యు మాదిగ అధ్యక్షతన జరిగిన ఎమ్మార్పీఎస్ ముఖ్యకార్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ఈనెల 19న చిట్యాల మండలం నుంచి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో పందిరి నవీన్‌కుమార్, దున్న గోపి, నవీన్, నర్మద, రాజు, వంశీ, సాయి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**జాజిరెడ్డిగూడెం, జనవరి18(మనం న్యూస్)ః** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మాకంగా నిర్వహిస్తున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో విజయ అన్నారు. బుధవారం జాజిరెడ్డిగూడెం గ్రామ పంచాయతీని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఏర్పాటు చేసిన పనులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో 18 రోజుల పాటు నిర్వహించే ఈకార్యక్రమానికి కావాల్సిన వసతులను పూర్తి చేశారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపీవో సందీప్‌కుమార్, సబ్‌యూనిట్ ఆఫీసర్ నర్సయ్య, కంటి వెలుగు వైద్యాధికారి డాక్టర్ చినపాక మణిరత్నం, సీహెచ్‌వో చరణ్‌నాయక్, పంచాయతీ కార్యదర్శులు నెహానాయక్, ఉపేందర్, హెల్త్ అసిస్టెంట్ వీరయ్య, సైదులు, వేణు, పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరు దైవభక్తిని ఆలవర్చుకోవాలి

**జాజిరెడ్డిగూడెం, జనవరి18(మనం న్యూస్)ః** ప్రతి ఒక్కరు దైవభక్తిని ఆలవర్చుకోవాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. బుధవారం జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం గ్రామంలోని శ్రీఆఖండ జ్యోతి స్వరూప సూర్యాదేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సూర్యాపేట నియోజకవర్గంలో చేపట్టబోయే మహాపాదయాత్రను ప్రారంభించనున్నట్లు తెలియజేశారు. ఈకార్యక్రమంలో నాయకులు షఫీ, రహీం, రంగారెడ్డి, శ్రీను, రమేష్, సైదిరెడ్డి పాల్గొన్నారు.

# ఖమ్మం బహిరంగ సభ దేశ భవిష్యత్తుకు దిక్సూచి



**నడిగూడెం, జనవరి18(మనం న్యూస్)ః** ఖమ్మంలో జరిగే బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ సభ దేశ భవిష్యత్తు దిక్సూచి అని మండల పరిషత్ అధ్యక్షురాలు యాతాకుల జ్యోతిమధుబాబు అన్నారు. బుధవారం ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు మండలం నుండి బయలుదేరి వాహనాలకు రామచంద్రపురంలో జెండా ఊపి ప్రారంభించారు. ఆనంతరం ఆమె మాట్లాడుతూ నేడు దేశ ప్రజలు సీఎం కేసీఆర్ నాయకత్వంలో నడిచేందుకు సిద్దం అయ్యారన్నారు. బహిరంగ సభకు తరలివెళ్లిన వారిలో దేవబత్తిని సురేష్, ప్రసాద్, పాలడుగు ప్రసాద్, కాసాని వెంకటేశ్వర్లు, పల్లా నర్సిరెడ్డి, జడ్పీటీసీ బాణాల కవిత, నాగరాజు, ప్రధాన కార్యదర్శి బడేటి చంద్రయ్య, నాయకులు గడ్డం మల్లేష్‌యాదవ్, బొల్లం శ్రీనివాస్, దాసరి శ్రీను, సర్పంచ్‌లు ఎంపీటీసీలు ఆయా గ్రామా పార్టీ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ సభకు తరలి వెళ్లిన బీఆర్ఎస్ నాయకులు



**జాజిరెడ్డిగూడెం, జనవరి 18(మనం న్యూస్):** ఖమ్మంలో జరిగే బీఆర్ఎస్ పార్టీ బహిరంగ సభకు తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ ఆదేశానుసారం జాజిరెడ్డిగూడెం నుండి జిల్లా టీఆర్ఎస్ నాయకులు మొరిశెట్టి ఉపేందర్ ఆధ్వర్యంలో 500మందితో భారీ ర్యాలీ నిర్వహించి సభకు తరలివెళ్లారు. అలాగే వివిధ పార్టీలకు చెందిన పరెపాటి రాములు, పెద్ది నారాయాణ, తడూరి సోమయ్య, సయ్యద్ జహంగీర్, శిగ సందీప్, కొనతం జగన్నాధంతో పాటు మరికొంత మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కుంభం ఉషారాణినాగరాజు, గ్రామశాఖ అధ్యక్షుడు పొన్న హరిప్రసాద్, కొప్పుల సోమిరెడ్డి, కోటమర్తి మల్లయ్య, పెద్ది శ్రీనివాస్, కుంభం నాగరాజు, వార్డు సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కమల నెహ్రూ ఏరియా హాస్పిటల్‌లో పెరుగుతున్న డయాలసిస్ పేషంట్ల సంఖ్య



**నాగార్జునసాగర్, జనవరి 18(మనం న్యూస్) :** నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని కమల నెహ్రూ ఏరియా హాస్పిటల్‌లో ఏర్పాటుచేసిన డయాలసిస్ సెంటర్‌లో వైద్య సేవలు పొందటానికి రోజు నాలుగు నుండి పదిమంది వరకు వస్తున్నట్లు హాస్పిటల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ భానుప్రసాద్‌నాయక్ తెలిపారు.

## హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**భువనగిరి, జనవరి 18(మనం న్యూస్) :** భువనగిరి పట్టణంలోని దీప్తి హోటల్‌లో హాత్ సే హాత్ జోడో అభియాన్ సమీక్షా సమావేశం బుధవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో డిసిసి అధ్యక్షులు కుంభం అనీల్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ 26న జరిగే హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో ప్రతిఒక్క కార్యకర్త తమ వార్డులలోని సమస్యలపై పోరాటం చేయాలని, ప్రభుత్వ వ్యతిరేఖ విధానాలను ఎండగట్టాలని పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి తలపెట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిసిసి మెంబర్ తంగెళ్లపల్లి రవికుమార్, పట్టణ అధ్యక్షులు బీసుకుంట్ల సత్యనారాయణ, ఆదినారాయణ, సోమయ్య, కౌన్సిలర్లు, పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 317జీవో బాధితులకు న్యాయం చేయాలి

**గరిడేపల్లి,జనవరి18,మనంన్యూస్:** త్వరలో జరగబోతున్న ఉపాధ్యాయ పదోన్నతులు, బదిలీలు పారదర్శకంగా నిర్వహించాలని ఎస్‌టియూ సూర్యపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఓరుగంటి నాగేశ్వర్‌రావు విజ్ఞప్తి చేశారు. కొత్త జిల్లాల ఏర్పాటు తర్వాత కేడర్ స్ట్రెంత్ విభజనలో భాగంగా జిల్లా స్థానికతను చూడకుండా వందల సంఖ్యలో జూనియర్ ఉపాధ్యాయులను తమ అభీష్టానికి భిన్నంగా ఇతర జిల్లాలకు బదిలీ చేశారని, ప్రస్తుత కౌన్సిలింగ్‌లో వారికి తగిన విధంగా న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రస్తుతం రేషనలైజేషన్ చేపట్టకుండా ఉండాలని, ఉపాధ్యాయుల బదిలీల కోసం అన్ని ఖాళీ స్థానాలను ఓపెన్ చేయాలని ఆయన కోరారు. సీనియర్టీలిస్టుల రూపకల్పనలోనూ, ఉపాధ్యాయుల బదిలీ పాయింట్లలోనూ ఎలాంటి తప్పిదాలు జరగకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## నియోజకవర్గంలో బీజేపీని బలోపేతం చేయాలి

### – నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ వేముల శేఖర్‌రెడ్డి



**హుజూర్‌నగర్, డిసెంబర్9, మనంన్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో 2023లో అధికారంలోకి వచ్చేది బిజెపి పార్టీ అని టిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను బూత్ స్థాయిలో ప్రజలలోకి తీసుకెళ్లాలని బిజె పి నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ వేముల శేఖర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని అమరవరం గ్రామంలో బుధవారం నిర్వహించిన బూత్‌స్థాయి సమావేశంలో ఆయన హజరై మాట్లాడుతూ..... రాష్ట్రంలో ఎన్నికలు ఎపుడు వచ్చినా కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని, ప్రతి కార్యకర్త బిజెపి గెలుపుపై సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి ఉద్దోజు జగన్, మండల అధ్యక్షులు కందూరు కోటిరెడ్డి, మఠంపల్లి మండల అధ్యక్షులు దుండిగల ఎల్లయ్య, నాయకులు సింతల వీరారెడ్డి, గంగసాని, నారప్పరెడ్డి, మంద వెంకటేశ్వర్లు, దారా వెంకన్న, సైదులు శ్రీకాంత్, నాగిరెడ్డి, వీరారెడ్డి, వేణు, హరీష్‌లు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షన్‌పై మున్సిపల్ కమీషనర్లతో సమీక్షా సమావేశం



**భువనగిరి, జనవరి 18(మనం న్యూస్) :** స్వచ్ఛ సర్వేక్షన్ 2023పై జిల్లాలోని ఆరుగురు మున్సిపల్ కమీషనర్లతో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సమావేశం బుధవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓడిఎఫ్ సర్టిఫికేట్ పొందుటకు, సిటి/పిటి నిర్వహణ, ఎఫ్ఎస్‌టిపి నిర్వహణ మరియు టాయిలెట్‌ల యందు మరమ్మతులు ఉన్నట్లయితే వెంటనే చేయుటకు మరియు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుటకు తగు సూచనలు ఇవ్వడం జరిగింది. జిఎఫ్‌సి(గార్బేజ్ ఫ్రీ సిటి) కొరకు ప్రతిరోజు ఇంటింటి చెత్త సేకరణ, హోంకంపోస్టు, తడిచెత్త, పొడిచెత్త సేకరణ, మరియు సిడి వేస్ట్ సేకరణ, విండ్రో కంపోస్టు, డిఆర్‌సిసి నిర్వహణ, విషయంలో తగు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్లు, ఇన్విరాన్‌మెంటల్ ఇంజనీర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఏజెన్సి ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు





**హుజూర్‌నగర్,జనవరి18,మనంన్యూస్:** తెలుగుదేశం వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 227వర్ధంతి సందర్భంగా టీడీపీ పట్టణ అధ్యక్షులు ఎస్‌కే. అలీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో బ్రెడ్‌ప్యాకెట్స్, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజల భవితకు భరోసా ఇచ్చిన అమ్మ, ఆడవాళ్లకు అండగా ఆర్థిక స్వాతంత్ర్యాన్ని ఇచ్చిన అన్న అటువంటి మహనుభావుడని, ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని, కోట్లాదిమంది అభిమానులను సంపాదించుకోవడం ఎన్టీఆర్ కే సాధ్యమన్నారు. ఎన్టీఆర్ ఆశయసాధన కొరకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్వాయి రమేష్, వెంకటరాంనాయక్, శ్రీనివాస్, అంజయ్య, సురేష్, అంజి, శ్రీనివాస్, గోవిందరావు, సైదులు, లింగారెడ్డి, లింగయ్య, ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

**ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు....**

ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా పట్టణంలో ఇందిరా చౌరస్తాలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండవ వెంకటేశ్వర్లు, శీతల రోషపతి, భాగ్యమ్మ, వెంకటేశ్వర్లు, మీసాల సైదులు, సతీష్, కోటయ్య, సాంభ, రాములు, వెంకన్న, సుధీర్, శ్రీకాంత్, నర్సింహారావు, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం బీఆర్ఎస్ బహిరంగసభకు తరలిన నాయకులు

### – జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



**హుజూర్‌నగర్,జనవరి18,మనంన్యూస్:** భారత రాష్ట్ర సమితి ఖమ్మంలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు హుజూర్‌నగర్ నియోజకవర్గం నుండి వేలాది సంఖ్యలో జనసమూహం కదిలింది. ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాలు, మున్సిపాలిటీలు, గ్రామాల నుండి వేలాది సంఖ్యలో ఖమ్మం బహిరంగ సభకు తరలి వెళ్లారు. బుధవారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఖమ్మం వెళ్లుతున్న వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి, వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, బెల్లంకొండ అమర్, దొంతిరెడ్డి పద్మారెడ్డి, దొంతగాని శ్రీనివాస్, అట్లూరి హరిబాబు, కేఎల్ఎన్‌రావు, యడ్ల విజయ్, జక్కుల శంభయ్య, దొంగరి వెంకటేశ్వర్లు, కోలపాటి వెంకటేశ్వర్లు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ సభకు తరలివెళ్లిన నాయకులు



**చింతపల్లి జనవరి 18(మనం న్యూస్):**చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులుకంకణాల వెంకట్ రెడ్డి నేతృత్వంలో బుధవారం నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఈ మేరకుదేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ పిలుపు ఆదేశాల మేరకు నియోజకవర్గంతో పాటు చింతపల్లిమండలంలోని అన్నీ గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు వేల సంఖ్యలో తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలోబీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచ్ ఫోరం మండలాధ్యక్షుడు గున్ రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వింజమూరి రవి, మాల్ మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ గోపిడి కిష్టారెడ్డి, అండేకార్ ఆశోక్,నాయకులు మాస భాస్కర్, కుర్మపల్లి మాజీ ఉప సర్పంచ్ ఈరటీ మల్లేష్ యాదవ్, ముద్దం కృష్ణయ్య, ఉడుత అక్రంయాదవ్, బాదేపల్లి నిరంజన్ గౌడ్, గ్యార పోషయ్య, గడ్డం శేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

**చింతపల్లి జనవరి 18(మనం న్యూస్):** స్వర్గీయ ఎన్టీఆర్ 27వ వర్ధంతిని పురస్కరించుకొని చింతపల్లి మండలం గొడుకొండ్ల గ్రామంలో తెదేపా నాయకులు బుధవారం చిత్రం పటం వద్ద ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా వాణిజ్య సెల్ కార్యదర్శి ఉప్పల రమేష్ మాట్లాడుతూ....ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉండి దివంగత మాజీ సీఎం ఎన్టీఆర్ ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. అంతకు ముందు తెదేపా జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో 7వ వార్డు సభ్యులు తమ్మడగోని శంకర్, కానుగుల సత్తయ్య, రెడ్డగోని పెద్దయ్య, ముత్యాలు, బాలయ్య, వెంకటయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.